
గణపురం : రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


టేకుమట్ల: సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

# బయటపడిన కాంగ్రెస్ నిజ స్వరూపం

- రైతుబంధు ఆపాలని ఈసీకి ఫిర్యాదు చేస్తారా
- ఇంతకంటే దారుణం మరెక్కడా ఉండదు
- బీఆర్‌ఎస్ నాయకుల ధ్వజం
- పలుచోట్ల దిష్టి బొమ్మల దహనం

కాటారం, అక్టోబర్ 26 : 'ఓట్ల కోసం రైతుల పొట్ట కొట్టాలని చూస్తారా? మీరు రైతులకు ఏం చేయరు.. చేసేవారిని అడ్డుకుంటారా? రైతుబంధు నిలిపివేయాలని ఈసీకి ఫిర్యాదు చేసి మీ నిజ స్వరూపాన్ని బయటపెట్టుకున్నారు. ఇంతకంటే దారుణం మరెక్కడైనా ఉంటుందా? రైతులు ఆలోచన చేయాలి' అని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్దన్, రాష్ట్ర నాయకుడు జక్కు రాకేష్ ధ్వజమెత్తారు. ఈ మేరకు కాటారం జడ్పీ క్యాంపు కార్యాలయంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ రైతు బంధు నిలిపివేయాలంటూ కాంగ్రెస్ ఎన్నికల ఇన్‌చార్జి మాణిక్యం ఠాగూర్ ఈసీకి రాసిన లేఖ వారి రైతు వ్యతిరేక విధానానికి నిలువుటద్దం లాంటిదన్నారు. ఇప్పుడే సంక్షేమ పథకాలను ఆపేందుకు కుట్ర చేస్తున్న కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే ఎలా ఉంటుందో రైతులు ఆలోచన చేయాలన్నారు. ఓటమి భయంతోనే ప్రజలకు అన్యాయం చేయాలని కాంగ్రెస్ చూస్తుందన్నారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షుడు రామిల్ల కిరణ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంతకాని సడవలి, శ్రీలక్ష్మీ చౌదరి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**రైతుల పాలిట రాబందులు**

టేకుమట్ల : సీఎం కేసీఆర్ తెలంగాణ రైతులకు భరోసా కల్పిస్తుంటే, అధికారదాహంతో ఉన్న కాంగ్రెస్ నేతలు పథకాలను ఆపుతూ రాబందుల్లా మారారని ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సట్ల రవి మండిపడ్డారు. రైతుబంధు, పంట రుణమాఫీని ఆపాలంటూ కాంగ్రెస్ ఎన్నికల ఇన్‌చార్జి మాణిక్యం ఠాగూర్ ఈసీకి ఫిర్యాదు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు మోసపోయిన కర్ణాటక ప్రజలు తీవ్ర కష్టాలు అనుభవిస్తున్నారన్నారు. ప్రస్తుత పథకాలు కొనసాగాలంటే కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని అందుకు ప్రజలు భూపాలపల్లి ఎమ్మెల్యేగా గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపించాలన్నారు. సమావేశంలో నాయకులు భూపాల్‌రెడ్డి, రామారావు, రవీందర్, మొగిలి, తిరుపతి, సురేందర్‌రెడ్డి, శ్రీను, ఉమేందర్‌రావు, సురేశ్, మహేశ్, స్వామి, లింగారెడ్డి, లచ్చిరెడ్డి, రామకృష్ణ గౌడ్, రాజేందర్, సారయ్య, మల్లయ్య, సదానందం, వెంకటేశ్, సరోత్తంరెడ్డి, అప్జల్, బుచ్చిరెడ్డి, అక్రమ్, కుమార్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.


కాటారం : మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

**కాంగ్రెస్ దిష్టి బొమ్మ దహనం**

మహాముత్తారం : మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు గురువాం కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మను దహనం చేశారు. రైతుబంధు నిలిపివేయాలని కాంగ్రెస్ నాయకులు ఈసీకి ఫిర్యాదు చేశారని, ఇది రైతులను మోసం చేయడమేనని నినదించారు. సీఎం కేసీఆర్ వల్లే అన్నదాతకు మేలు జరుగుతున్నదన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కల్వచర్ల రాజు, మార్క రాముగౌడ్, జగన్‌నాయక్, జాటోత్ రూపానాయక్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌కు రైతుల గోస తగుల్తది..**

గణపురం : కాంగ్రెస్ పార్టీకి రైతుల గోస తగులుతుందని భూపాలపల్లి ఏఎంసీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు, రుణమాఫీ నగదు బదిలీ కార్యక్రమాన్ని ఆపివేయాలని ఎన్నికల సంఘానికి ఆ పార్టీ నాయకులు ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ గురువారం పార్టీ మండల అధ్యక్షుడు మోతె కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ రైతుల వ్యతిరేక పార్టీ అని మరోసారి రుజువైందన్నారు.

కార్యక్రమంలో నారగాని దేవేందర్ గౌడ్, శివశంకర్ గౌడ్, అశోక్ రెడ్డి, గుర్రం తిరుపతి గౌడ్, సంపత్‌రావు, బైరగాని కుమార స్వామిగౌడ్, రవీందర్ రెడ్డి, రాంచంద్రారెడ్డి, నరసింహస్వా మి, బోయిని సాంబయ్య, రమేవ్, శంకర్, హరి ప్రసాద్, యాదగిరి, రవికాంత్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మ్యానిఫెస్టో పత్రాలు అందజేస్తున్న గండ్ర గౌతంరెడ్డి

## మా నాన్నను ఆశీర్వదించండి

**బీఆర్‌ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు గౌతంరెడ్డి**

గణపురం, అక్టోబర్ 26 : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తన తండ్రి గండ్ర వెంకటరమణారెడ్డిని ఆశీర్వదించి, కారు గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు గండ్ర గౌతంరెడ్డి కోరారు. భూపాలపల్లి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర గెలుపును కోరుతూ గౌతంరెడ్డి గురువారం మండలంలోని మైలారంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో భూపాలపల్లి ఏఎంసీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు, మండలాధ్యక్షుడు మోతె కరుణాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, నల్లాని అరుణా తిరుపతిరావు, బైరగాని కుమార స్వామి గౌడ్, పల్లెబోయిన కృష్ణంరావు, దౌడు రమేశ్, మహేందర్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.


యాదవ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## కష్టాల్లో తోడుండే గండ్రను గెలిపించాలి

కృష్ణకాలనీ, అక్టోబర్ 26 : భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, ప్రజల కష్టాలను పరిష్కరించే భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, బీఆర్‌ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్ పిలుపునిచ్చారు. గురువారం భూపాలపల్లి మున్సిపాలిటీ 5వ వార్డు కృష్ణకాలనీ, యాదవ కాలనీ, 23, 25 వార్డుల్లోని కారల్ మార్క్స్ కాలనీల్లో గడపగడపకూ తిరుగుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి, మ్యానిఫెస్టోను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గండ్ర సాయికృష్ణారెడ్డి, సజ్జనపు స్వామి, మేకల రజితా మల్లేశ్, గడ్డం కుమార్ రెడ్డి, సింగనవేణి విజేతా చిరంజీవి, గమ్మళ్ల ప్రేమ్, దేవేందర్, ఇర్ఫాన్, వేముల మల్లేశ్, బెడ్డల పోషయ్య, పెసరు నాగరాజు, శ్రీకాంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించాలి

మహాముత్తారం, అక్టోబర్ 26 : బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలు ఆదరించి మంథనిలో పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించాలని సింగిల్‌విండో చైర్మన్ సోమ శాంతకుమార్, సర్పంచ్ దూలం మల్లయ్యగౌడ్ అన్నారు. మండలంలోని ములుగుపల్లిలో బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను గ్రామస్తులకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మీనబాపు, అన్న రమేశ్, బొంపెల్లి వెంకళ్‌రావు, మల్లేశ్, కొండెంగుల రాజమల్లు, కంపె సంపత్, పెండ్యాల సత్యనారాయణ, కంపె రాజయ్య, గ్రైపల్లి శ్రీనివాస్, వేముల బాలకృష్ణ, భూతం మధుకర్, పేరాల జగపతిరావు, కొర్రోళ్ళ స్వప్న, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.


మ్యానిఫెస్టోను వివరిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

## కార్యకర్తల కుటుంబాలకు అండగా బీఆర్‌ఎస్

పలిమెల, అక్టోబర్ 26 : ప్రతి కార్యకర్త కుటుంబానికి బీఆర్‌ఎస్ అండగా నిలుస్తుందని ఆ పార్టీ మండలాధ్యక్షుడు జవ్వాజి తిరుపతి అన్నారు. గురువారం మండలంలోని లెంకలగడ్డ గ్రామశాఖ అధ్యక్షుడు చెన్నూరి శ్రీనివాస్ తండ్రి రామయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఆయన వెంట నాయకులు తోట రమేశ్, అగ్గు శ్రీనివాస్, ఆకుతోట ప్రశాంత్, సురేశ్, నయీమ్ తదితరులు ఉన్నారు.

## అల్పాహారంతో విద్యార్థులకు ఆరోగ్యం

టేకుమట్ల, అక్టోబర్ 26 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఎం అల్పాహారంతో విద్యార్థులకు ఆరోగ్యం మెరుగుపడుతుందని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు మహేందర్‌తో కలిసి అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రకాశ్, రంగారెడ్డి, మోసిన్, తిరుమల, బుచ్చిరాములు, నాగారాజు, ఆనంద్, సదయ్య పాల్గొన్నారు.

**చిట్యాలలో..**

చిట్యాల : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీఎం కేసీఆర్ అల్పాహార పథకాన్ని ప్రధానోపాధ్యాయుడు శ్రీరాం రఘుపతి గురువారం ప్రారంభించారు. విద్యార్థుల ఆరోగ్యం కోసం అల్పాహారం పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ అశోక్, సర్పంచ్ పూర్ణ చందర్‌రావు, బొమ్మ రాజమౌళి, ఉస్మాన్, సరళాదేవి, నీలిమారెడ్డి, రామనారాయణ, సదయ్య, సుజాత, విజయలక్ష్మి, కల్పన, శంకర్, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్ చేస్తాం

గణపురం, అక్టోబర్ 26 : మండలంలో నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే సీజ్ చేస్తామని ఎస్సై మచ్చ సాంబమూర్తి హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనాలన్నింటికీ ముందు, వెనుక భాగాల్లో రిజిస్ట్రేషన్ నంబర్ తప్పకుండా ఉండాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

చిట్యాల, అక్టోబర్ 26 : మండలంలోని తిరుమలాపూర్ గ్రామశివారు రామచంద్రపూర్‌కు చెందిన ఆకుల రాంబాబు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, అతడి పదో తరగతి బ్యాచ్ మిత్రులు జమ చేసిన రూ. 85 వేల నగదును గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో దాసారపు నరేశ్, తౌవుటం నవీన్, గోపగాని మహేశ్, మొలుగూరి కుమార్, నాగపూరి వెంకటేశ్, అనుప మహేశ్, పల్లెవేన కుమార్, జంగా శ్రీధర్, పెరుమాండ్ల రాజు, సాదవిజయ్, రుద్రవీణ కుమార్, కొర్రి సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

**భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే**


మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 26 : రాబోయే అసెంబ్లీ ఎన్నికలను సమర్థవంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే సూచించారు. గురువారం పోలీస్ కార్యాలయంలో ఎన్నికల విధులు, పెండింగ్ కేసులు, నాన్ బెయిలబుల్ వారెంట్లపై ఆయన పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, 24 గంటలు అప్రమత్తతో విధులు నిర్వర్తించాలన్నారు. ఓటర్లను ప్రభావితం చేయడానికి డబ్బు, మద్యం, ఇతర సామగ్రి జిల్లాలోకి ప్రవేశించకుండా చెక్ పోస్టుల వద్ద వివిధ శాఖల సమన్వయంతో కట్టుదిట్టంగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్‌తో పని చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలన్నారు. అసాంఘిక కార్యకలాపాల పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్పీ (ఏఆర్) శ్రీనివాస్, డీఎస్పీలు రాములు, రామ్మోహన్‌రెడ్డి, వర్టికల్ డీఎస్పీ నారాయణ నాయక్, ఇన్‌స్పెక్టర్లు వేణుచందర్, రాంనర్సింహారెడ్డి, రంజిత్, కిరణ్, అజయ్‌కుమార్, రవీందర్, రాజేశ్వరరావు, సూర్యప్రకాష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ ప్రచార కమిటీ కన్వీనర్ల నియామకం

మహాముత్తారం, అక్టోబర్ 26 : మండల కేంద్రానికి చెందిన పక్కల రాజబాపు, స్తంభంపల్లి పీపీ గ్రామానికి చెందిన మోత్కూరు చంద్రశేఖర్‌ను బీఆర్‌ఎస్ మహాముత్తారం మండల ప్రచార కమిటీ కన్వీనర్లుగా పెద్దపల్లి జడ్పీ చైర్మన్, మంథని నియోజకవర్గ అభ్యర్థి పుట్ట మధు నియమించారు. ఈ మేరకు నియామక పత్రాన్ని గురువారం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తమకు అవకాశం ఇచ్చిన పుట్ట మధుకు కృతజ్ఞతలు తెలిపారు.


నియామక పత్రం అందజేస్తున్న పుట్ట మధు